172) సాళంగం/ ఖరహరప్రియ

ప॥ ఉన్నమంత్రా లిందుసరా వొగి విచారించుకొంటే। విన్నకన్నవారికెల్ల విష్ణుమంత్రము॥

చ॥ పరగ బుచ్చకాయల బరసిపోదు మంత్రము। గరిమ ముట్టంటులేనిఘనమంత్రము।
వరుస నెవరువిన్నా వాడిచెడనిమంత్రము। అరయనిదొక్కటేపో హరినామమంత్రము॥

చ॥ యేజాతినోరికైనా నెంగిలిలేనిమంత్రము। వోజదప్పితే జెడకవుండేమంత్రము।
తేజాన నొకరి కిస్తే దీరిపోనిమంత్రము। సాజమైన దిదెపో సత్యమంత్రము॥

చ॥ యిహము బరము దానే యియ్యజాలినమంత్రము। సహజమైన వేదాలసారమంత్రము।
బహునారదాదులెల్ల పాటపాడినమంత్రము। విహితమయినశ్రీవేంకటేశుమంత్రము॥